JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 296 15 సోమవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# వచ్చే ఎన్నికల్లో కరీంనగర్‌లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

జనసైన్యం సిటి

ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్ఏ-2(బూత్ లెవల్ ఏజెంట్-2) సభ్యుల శిక్షణ కార్యక్రమం ఆదివారం కరీంనగర్ నగరంలోని సీతారాంపూర్ పీఎం కన్వెన్షన్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పీసీసీ ఉపాధ్యక్షుడు, మాస్టర్ ట్రైనర్ నమిండ్ల శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, లౌకికవాద ఓటర్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధి చురుకుగా పాల్గొని అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగుతున్నాయా లేదో పరిశీలించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి కుట్రలను అడ్డుకొని తీరుతామని ఓట్లు చోరీ కాకుండా ప్రతి కార్యకర్త





సైనికుల వలె అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాస్టర్ ట్రైనర్, పీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో బూత్ స్థాయి నాయకులు, ఏజెంట్లు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో పాల్గొని ప్రతి ఓటును రక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. సంబంధం లేని కేసులో మీనాక్షి నటరాజన్ నామినేషన్ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారని కేంద్ర ప్రభుత్వం ఓటు చోరీ ఏ కాకుండా సీట్ చోరీ కూడా చేస్తున్నదని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా నిజాయితీగా గాంధీయవాది పద్ధతిలో ముందుకు వెళుతున్న మీనాక్షి నటరాజ్ నామినేషన్ తిరస్కరించడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు.మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వైద్యుల అంజన్ కుమార్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి ఇంటిలో ఉన్న ఓటర్ల వివరాలను సమగ్రంగా తెలుసుకుని ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ నమిండ్ల శ్రీనివాస్ బీఎల్ఏ-2 సభ్యులు, బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సమగ్ర శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, వరాల నర్సింగం, గంట శ్రీనివాస్, పర్వతం మల్లేశం, గుమ్మడి రాజ్ కుమార్, మడుపు మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పడాల అజయ్ గౌడ్, కాంతాల జగన్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మూల రవీందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, సిరాజ్ హుస్సేన్, పడిశెట్టి భూమయ్య, కాసెట్టి శ్రీనివాస్, వంగల విద్యాసాగర్, అబ్దుల్ రహమాన్, నిహాల్,కుంభాల రాజ్ కుమార్, మంద మహేష్, గంటకల్యాణి,ముస్తర్ల రామ్ రెడ్డి, వసీం, ఇమ్రాన్, తోట అంజయ్య, కుర్ర పోచయ్య, విద్యాసాగర్ రెడ్డి, అహమ్మద్ అలీ, వీర దేవేందర్, పెంట శేఖర్, పోరండ్ల రమేష్,మాదాసు శ్రీనివాస్, బొబ్బిలి విక్టర్, సత్తినేని శ్రీకాంత్, హస్తపురం తిరుమల, జెడి రమేష్, హాజీ, అనిల్ కుమార్ గుప్తా, బత్తిని చంద్రయ్య గౌడ్, మాలోతు మహాలక్ష్మి, హసీనా, జ్యోతి రెడ్డి, హనీఫ్, కొల గాని అనిల్, మాజిద్ అలీ ఖాన్, జ ఎస్ ఆనంద్, ఖలీల్, సరోజ, శ్రీరాముల రమేష్, మీసా రమాదేవి, కర్రె పావని, మూల జయపాల్, సాయిని తిరుపతి, కావ్రెడ్డి రాంరెడ్డి, రాచర్ల పద్మ, కిరణ్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, దండి రవీందర్, సిరిపురం మనోజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

జనసైన్యం సిటి

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు, వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక డిక్లరేషన్లు ప్రకటించి వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 15000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 12000 మాత్రమే ఇస్తామని అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు దఫాలుగా రైతులకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని, గత రబీ సీజన్ పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులు నేటికీ పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏప్రిల్ నెలలో ఎకరానికి 6000 రైతుల అకౌంట్లో వేసి చేతులు దులుపుకున్నారన్నారు. మే మాసంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించి ఆచరణలో విఫలమయ్యారన్నారు. కౌలు భరోసా, కూలి భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

టిఆర్ఎస్ హాయంలో రెండు పంటలకు కాదు మూడు పంటలకు పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి నేడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి నెలకు 3116 అటకెక్కించారన్నారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలోజాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యువకులను మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ అడ్రస్ ఎక్కడ అని







ప్రశ్నించారు. పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తామని వాగ్దానం చేసి తులం బంగారం ఇవ్వకుండా ఆడబిడ్డలను మోసం చేశారన్నారు. ప్రతి మహిళకు నెలకు 2500 అకౌంట్ లో జమ చేస్తామని హామీ ఇచ్చి తుంగలోతోక్కారన్నారు.కళాశాలకు వెళ్లే బాలికలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు కార్మికులకు కనీస వేతన చట్టం అమలు అమలు కావడం లేదన్నారు. నెలకు 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయడం లేదన్నారు. అర్హులైన జర్నలిస్ట్ లకు నివేశన స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు.రైతులకు కార్మికులకు యువజనలకు విద్యార్థులకు మహిళలకు అనేక వర్గాల ప్రజలకు ఎన్నికలకు ముందు 400కు పైగా హామీలు, డిక్లరేషన్లు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నీటి మీది రాతలుగా భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు ఎక్కడికక్కడ నిలదీస్తామన్నారు.రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి ఎన్నికల హామీలు అమలు అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సంపత్, ఎడ్ల రమేష్, డి నరేష్, కొప్పుల శంకర్, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, ఖంపెల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, పున్నం రవి, గుండేటి వాసుదేవ్, సిహెచ్ రాములు, చక్రపాణి, అరవింద్, రాజ్ కుమార్, శివవడ్లూరి కిషోర్, రాజకుమారి, శ్రీరాముల నారాయణ, పిల్లి రవి, గడ్డంశోభన్, సాయికుమార్, వినయ్, భోగేష్, ఆకాష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



మధుకర్ హరిప్రియ దంపతులకి పెళ్లిరోజు శుభాకాంక్షలు



అనిల్ దివ్య దంపతులకి పెళ్లి రోజు శుభాకాంక్షలు

# కేంద్ర, రాష్ట్రాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**జనసైన్యం సిటి**

"రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయి. అట్లనే కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం. గత ప్రభుత్వ మూర్ఖపు పాలనవల్ల తెలంగాణ చాలా నష్టపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందువల్లే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి. గ్రామాలకు మండలానికి కనెక్ట్ చేసేలా తగిన నిధులొస్తున్నాయి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గత ఏడేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని చెప్పారు.ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం బొల్లారం గ్రామానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తో కలిసి వేమలవాడ -సిరికొండ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బొల్లారం నుండి సిరికొండ వరకు రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదిశ్రీనివాస్, బీజేపీ నేతలు ప్రతాప రామక్రిష్ణ, చెన్నమనేని వికాస్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...

అభివృద్ధి పనుల్లో భాగంగా సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ నుండి సిరికొండ వరకు దాదాపు 18.21 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ, బలోపేతం చేసే పనులకు ఈరోజు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారితో కలిసి శంకు స్థాపన చేయడం సంతోషంగా ఉంది. కేంద్రం CRIF (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) కింద ఈ పనులకు 23 కోట్లు మంజూరు చేసింది. ఒప్పందం ప్రకారం... 6 నెలల్లో ఈ పనులను పూర్తి చేయాలని గడువు విధించడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా రహదారి విస్తరణ, బలోపేతం తోపాటు మధ్యమధ్యలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణం, పైప్ కల్వర్టుల నిర్మాణం, గ్రామాల పరిధిలో సీసీ డ్రైన్ల ఏర్పాటు, రోడ్డు భద్రతా చర్యలకు సంబంధించిన పనులు కూడా చేపట్టాల్సి ఉంది. మామిడిపల్లి, బావుసాయిపేట, రామన్నపల్లి, గోవిందరావుపేట తండా గ్రామాలతోపాటు ఈ రోడ్డు నుండి వెళ్లే ప్రయాణీకులకు, వాహనదారులకు ఎంతో సమయం ఆదా అవుతుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత గెలిపించిన ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నాం. గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 22 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసమే 10 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసినం. అందులో భాగంగా మేడిపల్లి గోవిందారం, మల్యాల నుండి కాచారం రోడ్ల విస్తరణ పనులకు 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి విస్తరించాం.కేవలం జాతీయ రహదారుల విస్తరణ కోసమే 5 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చినం. దీంతోపాటు CRIF (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్), జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి మిగిలిన నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నం. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో ఎంపీగా పనిచేసిన ఏ నాయకుడు కూడా ఈ స్థాయిలో నిధులు తీసుకువచ్చిన దాఖలాలు లేవు.మీకు తెలుసు... ఇటీవల చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి గోపాల్ రావు మీదుగా మల్యాల వరకు 50 కోట్ల రూపాయల వ్యయంతో 35 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించే పనులను ప్రారంభించుకున్నం. మొత్తం 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ రోడ్డును విస్తరించబోతున్నాం. జాతీయ రహదారుల విషయానికొస్తే... 2 వేల 147 కోట్లు నిధులతో కరీంనగర్-వరంగల్ నేషనల్ హైవే, 578 కోట్ల రూపాయలతో ఎల్కతుర్తి-సిద్దిపేట నేషనల్ హైవే పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. కరీంనగర్, జగిత్యాల ప్రజల చిరకాల వాంఛ గా ఉన్న కరీంనగర్-జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు కూడా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు 2 వేల 3 కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఈ విషయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తిగా సహకరిస్తున్నారు. ఢిల్లీకి వచ్చి కేంద్ర మంత్రిని కూడా కలిశాం. అతి త్వరలోనే పనులకు శ్రీకారం చుట్టబోతున్నాం. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా సహకరిస్తున్నారు. నేను మళ్లీ చెబుతున్నా.... రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయి. అట్లనే కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం. రాష్ట్రం ప్రతిపాదనలు పంపితేనే కేంద్రం నిధులిస్తుంది. గత ప్రభుత్వానికి సోయి లేకపోవడంవల్ల, మూర్ఖపు పాలనవల్ల తెలంగాణ చాలా నష్టపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందువల్లే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి. గ్రామాలకు మండలానికి కనెక్ట్ చేసేలా తగిన నిధులిస్తోంది. ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత నా ధ్యాస, శ్వాస అంతా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా. గ్రామగ్రామాన, గల్లీగల్లీలో రోడ్లు వేయిస్తా. రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుంటూ పార్లమెంట్ అభివృద్ధికి క్రుషి చేస్తా. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే వివక్ష లేకుండా ఓటేసిన ప్రజల ఆకాంక్ష మేరకు చేయి చేయి కలుపుదాం... వేములవాడ, సిరిసిల్లసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం. కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను, నాయకులను కోరుతున్నా...

# చే స్పూర్తితో యువజన రంగ సమస్యలపై ఉద్యమించాలి

**జనసైన్యం సిటి**



హనుమకొండ : ప్రపంచ విప్లవోద్యమాలకు స్ఫూర్తి ప్రదాత, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత విప్లవ నాయకుడు, సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార ఎర్నెస్టో "చే" గువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్పూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై యువత ఉద్యమించాలని ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ఎఐవైఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో చేగువేరా 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు చే గువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి, తన జీవితాన్ని ప్రజల విముక్తి కోసం అంకితం చేశారని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువల కోసం చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అణచివేత, సామ్రాజ్యవాదం, అసమానతలు మరియు సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప విప్లవకారుడని అన్నారు. పేదలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రపంచ యువతకు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో ఫెడల్ కాస్ట్రో తో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్యం రావడంలో ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని, బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారని తెలిపారు. ప్రవహించే ఉత్తేజం చేగువేరాని, అతన్ని క్యూబా విప్లవానికో, బోలీవియా పోరాటానికో పరిమితం చేసి చూడలేమని, అతని కృషి విప్లవాల చరిత్రలో ఒక ఘట్టం కాదు అది వర్తమానానికీ, భవిష్యత్తులోకి ప్రవహించే ఉత్తేజమని కొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చేగువేరాను చంపడం జరిగిందని, చనిపోయిన చేగువేరా మృతదేహం దగ్గరకు వెళ్లి చూడడానికి అమెరికా సైన్యానికి చెమటలు పడ్డాయని, చే చనిపోయి కూడా అమెరికాను ఒకరోజు పాటు భయపెట్టాడని, అంతటి పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడు చేగువేరాని, ఆ ఉద్యమ కారుని పోరాట స్పూర్తితో నేటి కాలంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, సామాజిక వివక్ష వంటి సమస్యలపై యువత పోరాడేందుకు చే గువేరా ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. యువత చే గువేరా జీవితం, త్యాగాలు, సిద్ధాంతాలను అధ్యయనం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని, యువజన వ్యతిరేక విధానాలపై, దేశంలో ఉన్న అసమానతలపై, అకలి లేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా నాయకులు మద్దెల ఎల్లేష్, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, ఎఐవైఎఫ్ నాయకులు గిన్నారపు రోహిత్, గుగులోత్ సురేష్, షేక్ హాజీ, పెనుకుల మధు, శ్రీనివాస్, ప్రసాద్, ప్రశాంత్, రాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ మనిషి కాలాన్ని గెలిచేయ్



ఓ మనిషి గతాన్ని తలవద్దు
భవిష్యత్తును ఊహించి
ఆందోళన పడొద్దు
ఓ మనిషి నీ జీవితం
సుఖ దుఃఖాల వలయం
గతాన్ని తలవద్దు
నిన్నటి గాయాలనీడను
విడిచి పెట్టు
గడచిన కాలం తిరిగి రాదు
గతాన్ని తలిచి కన్నీరు పెట్టకు
నిన్నటితప్పులునిన్ను వెంటాడిన
కన్నీళ్ళతో కాలాన్ని వృధాచేయకు
ముళ్ళ బాటను తలచుకుంటూ
కుంగిపోకు వాయిదా తత్వంతో
వ్యాకులతను పెంచుకోకు
రేపటి గురించి చింతించకు
భవిష్యత్తును ఊహించి
భయపడకు చెప్పుడు
మాటలు విని చెడిపోకు
చెల్లని రూపాయికి గీతలెక్కువ
చేతి గాని వానికి మాటలెక్కువ
రాని కష్టాల గురించి ఇప్పుడే
ఏడవకు ఊహాలోకంలో
తేలిపోకు పోలీకత్వపు
పోకడలకు పోకు
ఈర్ష్య ద్వేషాలను వదులుకో
ఆందోళనల సుడిగుండంలో
చిక్కుకొని బుర్ర పాడుచేసుకోకు
మనశ్శాంతిని చేజేతులారా
దూరం చేసుకోకు
నిన్న అనేది ఒక ముగిసిన కథ
రేపు అనేది తెలియని గీత
ఈ క్షణమే నీ చేతిలో ఉన్నది
ఈ క్షణమే నీకు బలాన్ని ఇస్తుంది
ప్రస్తుతం కాలమే నీ జీవిత
గమ్యాన్ని నిర్ణయిస్తుంది
కష్టాలు వచ్చినా ఎదురొడ్డి
నిలబడు చిరునవ్వుతో
అడుగు ముందుకేయి
భయాన్నీ వదిలి ధైర్యంగా
ముందకు సాగాలి
ధైర్యంగా నిలుస్తేనే సరి
కొత్త చరిత్ర సృష్టిస్థావు
సమాజానికి స్ఫూర్తివై
చీకటిని పారదోలే
వెలుగువైతావు
ఈ నిమిషాన్ని సంతోషంగా
మార్చుకో గతాన్ని మరచిపో
భవిష్యత్తును వదిలేయి
వర్ధమానంలోనే
నీ జీవితాన్ని గెలిచేయ్
గతం ఒక జ్ఞాపకం
భవిష్యతు ఒక ఊహా
ప్రస్తుత క్షణంలో
జీవించడమే మనిషి
పరమార్థం కావాలి
మార్చలేని గతాన్ని గూర్చి
తలచుకుంటూ బాధపడేకంటే
భవిష్యత్తును ఊహించి ఆందోళన
చెందక ప్రస్తుత క్షణంలో జీవిస్తూ
ముందున్న పని మీద దృష్టిపెడితె
ఒత్తిళ్లు దూరమౌతాయి
విజయాలు సొంతమౌతాయి

నేదునూరి కనకయ్య

# 4వ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశంగా భారత్

## (15 జూన్ "ప్రపంచ పవన దినోత్సవం" సందర్భంగా)

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి



ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏట 15 జూన్ రోజున "ప్రపంచ పవన దినం" లేదా "వరల్డ్/గ్లోబల్ విండ్ డే" నిర్వహిస్తూ యువత, పౌర సమాజానికి పర్యావరణ హితమైన పవన శక్తి ప్రాధాన్యాలను, దాని ప్రయోజనాలను వివరించుట జరుగుతుంది. సంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరుల్లో సౌరశక్తి తర్వాత 2వ ప్రధానమైన వనరుగా పవన శక్తికి గుర్తింపు ఉన్నది. ప్రపంచ పవన దినోత్సవం-2026 ఇతివృత్తంగా "పవన శక్తి : ఆశయం నుంచి వేగవంతమైన ప్రగతి ఆచరణ వైపు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడానికి కృషి చేయడం జరుగుతోంది. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణహిత శక్తిని ఉత్పత్తి చేయడానికి దేశవ్యాప్తంగా సహజంగా వీస్తున్న పవనాల్లో దాగిన అపార శక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి టర్బైన్‌లను వినియోగిస్తారు. ఈ టర్బైన్లు గవీస్తున్న గాలిలో దాగిన గతిశక్తిని యాంత్రిక శక్తిగా మార్చడం, తర్వాత విద్యుచ్ఛక్తిగా మార్చడం జరుగుతోంది. ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ పవన శక్తులను ఒడిసిపట్టి, ఆరోగ్యకర పనరుత్పత్తి శక్తిని ఉత్పత్తినచేయడం నేటి కనీస అవసరంగా మారుతోంది.

### పవనశక్తిలో ప్రథమ స్థానం తమిళనాడు:

ప్రపంచ దేశాల్లో చైనా, యూఎస్, జర్మనీ, భారత్ లాంటి దేశాలు పవన శక్తి వినియోగంలో ముందున్నాయి. యూరోప్‌లో వినియోగిస్తున్న మొత్తం శక్తిలో 20 శాతం పవన శక్తి ఉండడం హర్షదాయకం. తీరప్రాంతాలు, గాలి వీచే మైదాన ప్రాంతాలు అధికంగా ఉన్న భారత్ నాలుగవ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న భారతంలో గుజరాత్, తమిళ నాడు, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలు పవన శక్తి పరిశ్రమలో ముందు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 130 మెగావాట్లకు పైగా పవనశక్తి ఉత్పత్తి కావడం, రానున్న రోజుల్లో మరింత పెంచే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశ పవన శక్తిలో 40 శాతం వరకు తమిళ నాడు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. 2025 తొలి త్రైమాసికంలో 50,000 మెగావాట్ల పవనశక్తి ఉత్పత్తికి నిర్మాణాలు జరిగాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా పునరుత్పత్తి పవన శక్తిని ఒడిసిపట్టడం మన తక్షణ కర్తవ్యం అని భావించాలి.

### ప్రపంచ పవన దినం లక్ష్యాలు:

ప్రపంచ పవన దినోత్సవ వేదికగా పవన శక్తి పట్ల అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతికి దోహదపడడం, పవనాల నుంచి చవకైన విద్యుచ్ఛక్తిని తయారు చేయడం, పవన శక్తి వినియోగం పట్ల ప్రభుత్వ పాలసీలు రచించడం/అమలు చేయడం జరుగుతుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పవనశక్తి రంగంలో 3.7 లక్షల ఉద్యోగులు పని చేస్తుండగా, 2030 నాటికి వీరి సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పవనశక్తి ఉత్పత్తిని క్రమంగా పెంచడానికి పలు దేశాలు కార్యాచరణను సిద్ధం చేయడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతున్నది. గృహాల్లో వెలుగులు నింపడం, పరిశ్రమల్లో యంత్రాలు కదలడానికి పవనశక్తిని వినియోగిస్తున్నాం. గుట్టలు, కొండలు, పర్వతాలు, సముద్రాలు, తీరప్రాంతాల్లో పవనశక్తిని ఒడిసిపట్ట వచ్చని గమనించాలి.

పవనశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వాలి. నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తరగని శక్తి వనరులను ఆశ్రయించాల్సిందే. పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న భారతం రానున్న రోజుల్లో పవనశక్తి ఉత్పత్తిని పెంచుతూ ప్రపంచ పవనశక్తి దేశంగా పేరు తెచ్చుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షిణచుకోవాలి. భవిష్యత్తు శక్తి భద్రతలో పవనశక్తి పాత్ర విశిష్టమైనదని తెలుసుకోవాలి. మెయింటెనెన్స్ ఖర్చులు అతి తక్కువగా ఉన్న పవనశక్తి రంగం రానున్న రేజుల్లో మన దేశంలో మరింత పుంజుకోవాలని కోరుకుందాం.

# యువ నేతాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ప్రపంచ రక్త దాతల దినోత్సవన్ని పురస్కరించుకొని యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో జూన్ 14 , 2026 ఆదివారం రోజున తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదానశిభిరంను ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిదులుగా రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు : పుల్లూరు వేణు గోపాల్, పోట్లపెల్లి శ్రీనివాస్ రావు, శ్రీరామ్ కళ్యాణ్ (మ్యుజిషన్), సామిజికవేత్త : నిమ్మల శ్రీనివాస్ విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అబినందించినారు.తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ ఆర్గనైజర్లను, రక్తదాతలను రెడ్ క్రాస్ పాలకవర్గం పక్షమున అబినందించినారు. ఈ రక్తదాన శిబిరం లోహనుమకొండ రెడ్ క్రాస్ జిల్లా పాలకవర్గ సభ్యులు: పుల్లూరి వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ డాక్టర్ : జి. డా. జి. కిషన్ రావు, దేవునూరి ఆనంద్, రక్తదాత :లోకేష్, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు సిబ్బంది : ప్రదీప్ శర్మ, శివ కృష్ణ, శంకర్, చిలువేరు శంకర్, యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్), పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, ఉప్పరపల్లి రాజ్ కుమార్,ఊరటి రవి కుమార్, అలువాల పృధ్వి, యాద రవి కుమార్, పల్లె రాజిరెడ్డి, రాకేష్, భావన, సునీత, నరేష్, నవీన్, రవి కుమార్, రెడ్ క్రాస్ సిబ్బంది రవీందర్, చరణ్, వినయ్, పోశాలు, ఈ రక్తదాన శిబిరంలో 51 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన రక్తదాతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఏలూరు మేయర్ భర్త



కొండగట్టు, జన సైన్యం న్యూస్.
జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ భర్త ముజ్బుర్ రహమాన్ (పెదబాబు) దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అంజన్న ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ముస్లిం మతస్తుడైన తాను కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని ముజ్బుర్ రహమాన్ తెలిపారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఘటన సమాజానికి స్ఫూర్తిదాయకమని భక్తులు పేర్కొన్నారు.

# కరీంనగర్ 12వ డివిజన్‌లో నూతన 'ఓపెన్ జిమ్' ప్రారంభం




కరీంనగర్ 12వ డివిజన్‌లో నూతన 'ఓపెన్ జిమ్' ప్రారంభం ప్రధానమంత్రి 'ఫిట్ ఇండియా' స్ఫూర్తితో, కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో ఏర్పాటు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ బైపాస్ రోడ్‌లో సీఎస్ఆర్ (CSR) నిధులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఓపెన్ జిమ్' (Open Gym) ఆదివారం ప్రారంభమైంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్మును కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ ం, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ-వేణు,మానేరు వాకర్స్ అసోసియేషన్ కనుకచారి ,అధ్యక్షులు ఆనందం , అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# రన్నింగ్ కాలమ్

అమెరికా వాడి దాడిలో
అమరులైరి మన నావికులు
అయినా కిమ్మనలేదు
గద్దెమీది నాయకులు

అగ్రరాజ్య అధికారానికి
మన దేశం దాసోహం
నిరసన కూడా చెప్పలేని
హీనమైన వ్యామోహం



-పెనుగొండ
బసవేశ్వర్..

## ఉద్యమ కళాకారుల సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యమ కళాకారులు పోషించిన పాత్ర ఎంతో గొప్పదని, వారి త్యాగాలు, కృషి తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఉద్యమ కళాకారుల సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ కళాకారులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకెళ్లడంలో కళాకారుల పాత్ర కీలకమైందన్నారు. పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమ విజయానికి వారు విశేషంగా కృషి చేశారని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తుంచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్,అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ కళాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రామన్నపాలెం సర్పంచ్

**జనసైన్యం సిటి**



రామన్నపాలెం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి జుంజునూరి కృష్ణకుమారి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు.శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. కదారి రంజిత్ కుమార్ (వీ.ఇ., జనరల్ మెడిసిన్) మరియు డా. శిరీష (M.B.B.S.) సేవలు అందించారు. బి.పి., షుగర్, ఈసీజీ పరీక్షలతో పాటు జ్వరం, నీరసం, శరీర నొప్పులు తదితర ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, బీసీ జేఏసీ తెలంగాణ కో-కన్వీనర్ నూనె హరిబాబు యాదవ్, వార్డు సభ్యులు ఎస్.కే. మొగల్ సాహెబ్, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జుంజునూరి కృష్ణకుమారి మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు."ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

# దురాగతాలు ఆపరా?



**జనసైన్యం సిటి**

తొమ్మిదేళ్ల రాజ బాలిక పై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన షేక్ సలీమ్ ను శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఏం జరుగుతుంది తెలంగాణలో? పసి పిల్లలపై ఏంటి ఈ వరుస అత్యాచారాలు?ఎవరిని చూసుకొని వీళ్లకు ఈ ధైర్యం?ఖమ్మం లోని బాలిక పై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఖమ్మంలోని 12 ఏళ్ల బాలిక పై 50 సంవత్సరాల మహ్మద్ గౌస్ పాషా లైంగికంగా దాడి చేసి మేడ పై నుంచి కిందకు తోసేయడం అత్యంత హేయమైన చర్య 12 ఏళ్ల బాలిక పై అత్యాచారం చేసి మేడ పై నుంచి తోసేయడం మానవ జాతికే ద్రోహం ఆ కామందుడిని ఎన్కౌంటర్ చేయాలి మరియు బాధిత కుటుంబానికి తక్షణ సహాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు..

## డివైడర్ ఎక్కిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు తప్పిన ముప్పు

**జనసైన్యం సిటి**



సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం వెంకట్రావు పల్లె ప్రధాన రహదారిపై డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సు డివైడర్ ను ఎక్కించారు దీంతో ప్రయాణికులు ఒకటేసారి ఆందోళన గురైన ప్రమాదం జరగపోయినప్పటికీ బస్సు డివైడర్ ఎక్కడంతో ప్రయాణాలు ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రమాదం జరిగిందని భయాందోళన నిర్లక్ష్యంగా నడిపిన బస్సు డ్రైవర్ పై చర్య తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

## బిఎల్ఏ-2 సభ్యుల శిక్షణా కార్యక్రమం విజయవంతం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన నగరంలోని సీతారాంపూర్‌లోని P M కన్వెన్షన్‌లో కరీంనగర్ కార్పొరేషన్/అసెంబ్లీ నియోజకవర్గ BLA-2 సభ్యుల శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్ , డీసీసీ అధ్యక్షులు మరియు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య , అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ , మాజీ శాసన సభ్యులు ఆరేపల్లి మోహన్ , స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్లు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ "SIR ద్వారా గత కొన్ని రోజులుగా దేశంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఏ విధంగా ఓటర్ల తొలగింపు జరుగుతోందో మనం స్పష్టంగా గమనించాలి. పశ్చిమ బెంగాల్‌లో, బీహార్‌లో ప్రతిపక్షాల ఓటమికి కారణం ఈ SIR - ఓటర్ల తొలగింపు కార్యక్రమమే. ఈ విధానం ద్వారానే దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం గెలుపొందింది. కాబట్టి BLA-2 సభ్యులు సైనికుల్లా బాధ్యత తీసుకొని, లౌకికవాద ఓటర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ శిక్షణ ద్వారా ఆ విషయాన్ని గుర్తించాలి" అని పిలుపునిచ్చారు.అదేవిధంగా నాయకులు BLA-2 సభ్యుల బాధ్యతలు, ఓటరు జాబితాల నిర్వహణ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై కార్యకర్తలకు సమగ్రంగా దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, BLA-2 సభ్యులు పెద్ద ఎత్తున హాజరై శిక్షణ పొందారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660



**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



నేదునూరి కనకయ్య

# సమస్యల సుడి గుండంలో “వృద్ధ భారత్”

## (జూన్15 ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం సందర్భంగా)



మానవ సమాజంలో అనుభవం ‘ జ్ఞానం ‘ వారసత్వ సంపదను’ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే సమూహమే వృద్ధులు . మన దేశములో 60 యేళ్లు పైబడిన వారిని వృద్ధులు/ సీనియర్ సిటిజన్స్ అంటారు. మానవ జీవితంలో వృద్ధాప్యం అనివార్యమైన తప్పించుకోలేని దశ .ఈ వాస్తవాన్ని విస్మరించి అనేక కుటుంబాలు సమాజం వృద్ధులను భారంగా భావిస్తూ అనేక రకాలుగా వేధిస్తున్నారు.

వృద్ధులు వేదింపులు సామాజిక వేత్తల ఆందోళన వృద్ధుల పై వేధింపులు ప్రపంచ వ్యాప్త సమస్య .అభివృద్ధి చెందిన ‘అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వృద్ధుల అనాదరణ ‘వేదింపులు వారిపై జరుగుతున్న పలురకాల హింస

జటిల సామాజిక సమస్యగా పరిణమించిందని సామాజిక వేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఐ’రా’స వృద్ధుల సంక్షేమం చట్టాలు

.ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తన66/127 తీర్మానంద్వారా జూన్15 ను వృద్దులపై జరిగే వేదింపులు ఖండిస్తూ సభ్య దేశా లప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం సంరక్షణ కొరకు సమగ్రమైన చట్టాల అమలు చేయాలని

సూచించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దుర్వినియోగం నిర్లక్ష్యం పై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది. వృద్ధుల పై వేధింపులు ప్రతి , సమాజంలో సామాజిక లక్షణ మైంది.దానిని గుర్తించక పోవటం విచారకరం. వృద్దులు కుటుంబ సభ్యుల పరువు పోతుందనే భావముతో తమపై జరిగిన వేదింపులు బయటకు చెప్పలేక పోతున్నారు.

### 2026 సంవత్సరం థీమ్

కేవలం అవగాహన కల్పించడమే కాకుండా వృద్ధులపై జరిగే వేధింపుల నివారణ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలుచేయడం.

### పెద్దల నిర్లక్ష్యం రకాలు

పెద్దల దుర్వినియోగం వివిధ రూపలలోవుంది . వృద్ధులను ప్రస్తుత సమాజం అనుత్పాధక వర్గంగా’ భారంగా భావిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.సామాజిక’ ఆర్థిక ఆరోగ్య నిర్లక్ష్యం వృద్ధులకు శాపంగా పరిణమించింది.వృద్ధులకు ఆహారం ఔషధాలు’ భద్రత లేక పోవడం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్ల వృద్దులు అనాథలుగా మారుతున్నారు. కొండంత భలగం ఉన్న వృద్ధులను ఆదుకొనే వారు కరువైనారు. పౌష్టికాహారం పరిశుభ్రత ‘సహాయం సకాలంలో వైద్య ఆరోగ్య చికిత్స లాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేక పోవడం. వృద్ధులను బెదిరించడం అరవటం ‘ తిట్టడం కొట్టడం మొన్నగు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్దులు ఎదుర్కొంటున్న ఆర్థిక’ ఆరోగ్య సామాజిక ‘సాంస్కృతిక సమస్యలను గుర్తించడం వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణ మీద చర్చలు సమావేశాలు నిర్వహించి వృద్ధుల సంక్షేమం పునరావాసం హక్కుల రక్షణకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలి. ప్రభుత్వాలు బడ్జెట్ కెటాయింపులో సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఉచిత వైద్య సేవలు ‘రావాణా సౌకర్యం కల్పించాలి .

ఐ’రా’స వృద్ధుల నిర్లక్ష్యం మానవ హక్కుల సమస్య ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పెర్కోవడం గమనార్హం

### ప్రపంచములో వృద్ధుల సంఖ్య

2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియిన్స్ కు చేరుతుందని అంచనా వేయబడింది . జనాభాలో 4 నుండి 6 శాతం వృద్దులు ఏదో ఒక రకమైన దుర్వినియోగానికి గురి అవుతున్నారని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి

భారత దేశం వృద్ధుల గణాంకాలు

జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో వృద్ధుల జనాభా 1951 ఙ 1991 సం” రాల మధ్య 20 మిలియన్లు ఉండగా 1991- 2001 సం” రాల మధ్య 57 మిలియన్లకు పెరిగింది. 2050 నాటికి వృద్ధుల సంఖ్య దాదాపు 324 మిలియన్ల కు పెరుగుతుందని అంచనా

ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో వృద్దులు వున్న దేశంగా భారత దేశం” వృద్ధాప్య దేశం” అనే గుర్తింపు పొందింధి.2001 గణాంకాల ప్రకారం 75 శాతం మంది వృద్దులు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు వృద్ధుల్లో 48.2 శాతం మహిళలు వీరిలో55 శాతం మంది వితంతువులు మొత్తం 73 శాతం మంది వృద్దులు నిరక్షరాస్యులు శారీరక శ్రమపై ఆధారపడిన వారు.రెక్కాడితే డొక్కాడని స్థితిలో జీవితాలను సాగదీస్తున్నారు .మూడింట ఒక వంతు మంది దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్నారని నివేదికలో తేలింది. 66 శాతం మంది వృద్దులు తగిన ఆహారం దుస్తులు నివాసం లేకుండా దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపు తున్నారు. 90 శాతం మంది ప్రైవేట్ అసంఘటిత రంగానికి చెందిన వారు సాధారణ ఆదాయ వనరులు లేవు.కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపు తున్నారు.

వైద్య ఆరోగ్య సౌకర్యాలు పెరిగిన సగటు జీవితాలం భారత దేశములో 60 యేళ్లు వయసుపైబడిన వృద్ధుల సంఖ్య దాదాపు 17 కోట్లు వీరిలో 71 శాతం గ్రామాల్లో29శాతం.పట్టణాలలో నగరాలలో నివసిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు మన దేశంలో ప్రజల సగటు జీవిత కాలం 32 సంవత్సరాలు దేశంలో ఆధునిక వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఆదునిక చికిత్స విధానాలు అందుబాటులోకి వచ్చాయి. పౌష్టికాహారం ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. జీవన ప్రమాణాలు మెరుగుపడటం వల్ల నేడు ప్రజల సగటు జీవిత కాలం 70 ఏళ్ళకు పెరిగింది.

### దేశంలో వృద్ధులు సమస్యలు

వృద్ధులు అనేక ఆరోగ్య ‘ఆర్థిక మానసిక ‘సామాజిక సమస్యలను ఎదుర్కుంటున్నారు. దేశంలో వృద్దులు దంద్వ వైద్య సమస్యలతో బాధపడుతున్నారు అనగా సంక్రమించే మరియు నాన్ కామ్యునికేబుల్ వ్యాధులతో బాధ పడుతున్నారు . 70 శాతం కంటి చూపు సమస్య16 శాతం వినికిడి సమస్య46 శాతం గుండె జబ్బులు21 శాతం మధుమేహం 12 శాతం నిద్రలేమి ఒత్తిడి మానసిక సమస్యలతో బాధపడుతున్నారు.

రోగ నిరోధక శక్తి క్షీణత వయసు సంభంధిత శారీరక మార్పులు అంటువ్యాధులు క్షయ లాంటి వ్యాధులను వృద్దులు ఎదుర్కుంటున్నారు . శ్వాస కోశ రుగ్మతల వల్ల 10 శాతం మరణాలకు కారణమవుతున్నాయి.81 శాతం వృద్దులు ఆధునిక సమాజములో పెరుగుతున్న ఒత్తిడి మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.77 శాతం మంది అత్తగారు కోడళ్ళ మధ్య విబేధాలు ఉన్నట్లు సర్వేల్లో తేలింది.

వృద్ధులు మానసిక ఒత్తిడి

ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు9 శాతం ఉన్నారు. హెల్ప్ ఏజ్ ఇండియా చేసిన సర్వే ప్రకారం47 శాతం.వృద్ధులు తమ ఆర్థిక ఆరోగ్య అవసరాల కోసం తమ సంతానం మీద ఆధారపడి జీవిస్తున్నారు.37 శాతం ప్రభుత్వం అందించే పెన్షిషన్స్ మీద ఆధారపడి జీవితాలను నెట్టుకొస్తున్నారు.వృద్ధుల్లో సగం మంది తీవ్ర మానసిక ఒత్తిడి తో జీవితాలను గడుపుతున్నారు. ఉద్యోగ రీత్యా పిల్లలు ఒక చోట వృద్ధులు మరొక చోట విదేశాల్లో కొలువులు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు చూసే వారు లేక ఆదరించే.వారు లేక మానసికంగా కుంగి పోతున్నారు.

### ప్రపంచీకరణ విదేశీ మోజు

పారిశ్రామికీకరణ పట్టణీకరణ ప్రపంచీకరణ కార్పొరేటీకరణ సాంకేతిక అభివృద్ధి ఆధునిక చదువులు యువత సంఖ్య అధికంగా ఉండడం విదేశీ చదువు విదేశీ కొలువు పై మోజు ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్ల దేశ జనాభాలో 12 శాతం ఉన్న వృద్ధుల్లో మహిళలు పురుషులు వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్నారు. వృద్ధులు కుటుంబ సభ్యుల నిరాదరణ కుటుంబ సభ్యుల నిరాదరణ వేదింపులు నిర్లక్ష్యం వృద్దులకు నిత్యకృత్యం కావటం సామాజిక లక్షణంగా దాపురించింది.

రాజ్యాంగ హక్కులు చట్టాలు అవగాహన వృద్ధుల సంరక్షణ కొరకు చట్టాలు పలు పథకాలు రాజ్యాంగ పరమైన హక్కులు ఉన్నాయి. రాజ్యాంగంలోని 41 ‘ 46 ప్రకరణలు వృద్ధుల సౌకర్యం గురించి తెలియచేస్తున్నాయి. భారతీయ హిందూ వివాహ చట్టం1956 లోని 20 వ సెక్షన్ వృద్ధుల తల్లి తండ్రుల సంరక్షణ బాధ్యత గురించి చెబుతుంది. సి’పి’సి లోని 125 వ సెక్షన్ తల్లి తండ్రులు తమ సంతానం నుండి జీవనభృతి కోరవచ్చు. వృద్ధులు తల్లి తండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం2007 ప్రకారం వారసులు తమ సంతానం వృద్ధుల కనీస అవసరాలు తీర్చాలి సంరక్షించాలి.

### వృద్ధులు క్షమా గుణం

వేదింపులకు గురైనవృద్దులు తరచుగా నేరస్థులను రక్షించమని వేడుకుంటారు. క్షమా గుణం వృద్ధుల్లో వుండటం వల్ల వారి పై జరిగే వేదింపులు హింస సమాజానికి తెలియడంలేదు.

### వృద్ధులు సంరక్షణ చట్టం

వృద్ధుల దుర్వినియోగం వృద్ధులపై వేదింపులు జరిగినపుడుపోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగ నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధుల వేదింపులు నివారణకుకావలసిన సమాచారాన్ని అందించే. నేషనల్ సెంటర్ ఆన్ లాడ ఎల్డర్స్ రైట్స్ “ఋజజఎ ఋజఅఅస్త్ర ఎవఅఐశీతీం “.లాంటి పోర్టర్లు అందుబాటులో ఉన్నాయి.వృద్ధుల వేదింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా సోషల్ మీడియా ప్రచారం చెయ్యాలి.

ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ సామాజిక భద్రత మంత్రిత్వశాఖ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వృద్దులకు చూపు వినికిడి దంత సమస్యలతో భాద పడుతున్న వారికి “రాష్ట్రీయ వయో శ్రీ యోజన” ద్వారా ఆర్థిక సాయం అందచేస్తున్నారు.

వృద్దులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి వయ “వందన యోజన”ను తీసుకొచ్చింది.60 ఏళ్ళకు పై బడిన వారి కోసం “సేక్రేడ్ పోర్టల్ ఫర్ ఏల్డర్స్”కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది. రైల్వేస్ ప్రయాణ ఛార్జీలు ‘ ఇన్కాంటాక్స్ బెనిఫిట్స్ ‘రావాణా ‘వడ్డీ ఆదాయ పన్ను రాయితీలు మినహాయింపులు ప్రవేశం పెట్టి వృద్ధులను ఆదుకుంటున్నారు.స్వచ్చంధ సంస్థలు కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలివివిధ స్వచ్ఛంద’ సామాజిక సేవా సంస్థలు’ పౌరసమాజం వృద్ధుల వేదింపులను అరికట్టడానికి కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి .చట్టాలపై అవగాహన ఉచిత న్యాయ సహాయం(ఫ్రీ లీగల్ ఎయిడ్) ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ న్యాయ శాఖ సంయుక్తంగా కుటుంబ సభ్యులకు వృద్ధుల ఆరోగ్యం సంరక్షణ చట్టాల మీద అవగాహన సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.ప్రభుత్వం వృద్దులకు న్యాయ పరమైన ఇబ్బందులు పరిష్కరించడానికి లోక అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించాలి. వృద్దులు తాము సంపాదించిన ఆస్తిలో50 శాతం వారి పేరు మీద రిజిస్టర్ చెయ్యాలి ఆస్తి మీద హక్కులు కల్పించాలి. ఆస్తిని అమ్ముకునే హక్కు అనుభవించే హక్కు కల్పించాలి. ప్రస్తుతశీ ఉన్న చట్టాలను కఠినంగా అమలు చెయ్యాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృద్దులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృద్దులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.తల్లి తండ్రులను పోషించని ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి వృద్ధుల సంపాదన ఆస్తిని వారసత్వంగా పొందే కుటుంబ సభ్యులు వృద్ధుల సంరక్షణ వారి భద్రత బాగోగులు మీద శ్రద్ధ పెట్టాలి. కుటుంబ సభ్యులు వృద్ధుల సంరక్షణ సంక్షేమ చట్టాల మీద అవగాహన పెంచుకోవాలి.మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి ప్రభుత్వం నూతన విద్యావిధానంలో బాగంగా పాటశాల’ కలాశాల స్థాయిలో “వృద్దుల సంరక్షణ “మానవీయ విలువలు” సామాజిక విలువలు ‘ఆధ్యాత్మికత తత్వ శాస్త్రాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి .రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న వృద్ధాప్య పింఛన్లు గుర్తింపు ఎంపికలో జరుగుతున్న లోటు పాట్లు సవరించాలి. సాంఘిక భద్రత ఉచిత ఆరోగ్య సౌకర్యాలలో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలను ప్రభుత్వం అరికట్టాలి వృద్ధుల సామాజిక భద్రత ఆరోగ్యం పునరావాసం వినోద సౌకర్యాలు కలిపించాలి.గ్రామీణ వయోవృదుల ఆరోగ్య సంరక్షణ గా పిలువ బడే ICMRప్రాజెక్ట్ ను అందుబాటులో వుంచాలి.సమతుల్య ఆహారం శారీరక వ్యాయామం అవగాహన యోగ మెడిటేషన్ కార్యక్రమాలలో వృద్దులు భాగస్వాములు కావాలి.వృద్ధుల సంక్షేమ పథకాలు కళారూపాల ద్వారా ప్రచారంప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలు ఎన్’ఎస్’ఎస్ ఎన్.సి’సి విద్యార్థి సంఘాలు వివిధ కళా రూపాల ద్వారా ప్రచారం చెయ్యాలి.

ఎలక్ట్రానిక్ మీడియా ‘ సినిమా’ టి’ వి పత్రిక ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చెయ్యాలి.

వృద్ధుల సంక్షేమం కోసం 2019 లో తల్లి తండ్రుల సంరక్షణ సవరణ చట్టం బిల్లు ప్రభుత్వం తీసుకు వచ్చింది దానిని పార్లమెంట్ ఆమోదించాలి.

వృద్ధుల సంక్షేమం ప్రజాప్రతినిధులు ప్రతి అసెంబ్లీ ‘ ప్రతి పార్లమెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్స్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రతి 3 నెలలకు ఒక సారి ప్రభుత్వ సంబంధిత అధికారులతో సీనియర్ సిటిజన్స్ చట్టాల అమలు సంరక్షణ సంక్షేమ పథకాల అమలును ఆయా నియోజక వర్గం శాసన సభ్యులు పార్లమెంట్ సభ్యులు సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.

వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు సమాజం గౌరవభావంతో ప్రేమానురాగాలు ఆత్మీయతతో మెలిగే వాతావరణం కలిపించాలి.వృద్దులు వద్దు ఆస్తులు ముద్దు అనే సామాజిక మానసిక వైఖరిలో సమగ్ర మార్పులు రావాలి. వృద్ధుల సేవలో తరించే నూతన మానవీయ సంస్కృతి మొగ్గ తొడగాలి.ప్రభుత్వ సేవల్లో వృద్దులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ ప్రైవేట్ రంగం కార్యాలయాలలో వృద్దులకు సేవలు అందించడంలో ప్రిఫరెన్స్ ఇవ్వాలి.ప్రభుత్వ ఉద్యోగులుగా పదవీ విరమణ పొందిన వృద్ధుల సేవలు సలహాలు సూచనలు ప్రభుత్వం తీసుకోవాలి.వృద్ధుల సంరక్షణ పట్ల అవగాహన సమాజం సమిష్టి బాధ్యత అని గుర్తించాలి. ప్రతి వ్యక్తి వృద్ధుల సంక్షేమం సామాజిక బాధ్యత గా గుర్తించాలి.కుటుంభం’ సమాజం ‘పౌర సమాజం ‘స్వచ్ఛంధ సంస్థలు సామాజిక సేవా సంస్థలు వృద్దులకు బాసటగా నిలవాలి.వృద్ధుల జీవన నాణ్యతను మెరుగుపరచాలి.వృద్దులు సంఘంగా ఏర్పడి ఐక్యతతో తమ హక్కుల రక్షణ కు కృషిచేయాలి.

ప్రభుత్వం వృద్ధుల కోసం అధునాతన వృథాశ్రమాలను అన్ని సౌకర్యాలతో ఉచితంగా వృద్దులకు అందుబాటులోకి తేవాలి.కేంద్ర ‘రాష్ట్ర ‘స్థానిక ప్రభుత్వాలు వృద్ధుల అనుభవం నైపుణ్యాలను మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి వ్యూహాల కార్యాచరణకు పూను కోవాలి .ప్రతి ఒక్కరు మలి సంధ్యలో అనందంగా ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉత్సాహంగా జీవనం సాగేందుకు తగిన పరిస్థితుల్ని దేశంలో కల్పించడం సామాజిక అవసరం.



## ధన్వికకు జన్మదిన శుభాకాంక్షలు



## వైష్ణవి రాకేష్ దంపతులకి పెళ్లిరోజు శుభాకాంక్షలు

## రామకృష్ణ కాలనీ, మల్లాపూర్ లలో ఘనంగా స్వచ్ఛ పాఠశాల



**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ మండలంలో మల్లాపూర్ , రామకృష్ణ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులు "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని ఘనంగా ,విజయవంతంగా నిర్వహించారు. . ఈకార్యక్రమానికి బీజేపీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.పాఠశాల ఆవరణలను శుభ్రం చేసే ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రామకృష్ణ కాలనీ , మల్లాపూర్ పాఠశాలలలోని చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను సుందరంగా స్థానిక బిజెపి శ్రేణులు శ్రమదానం చేయడం జరిగిందని తెలిపారు. ఇల్లుతో సమానంగా పాఠశాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంఏర్పడుతుందన్నారు.విద్యార్థులకు చిన్నతనం నుంచే పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వల్ల వారు ఆరోగ్యకరమైన పౌరులుగా ఎదుగుతారని, విద్యాసంస్థల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ప్రజలు , ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఆర్థిక వృద్ధి పై ప్రభుత్వ ప్రచారాలు - గణాంకాల వాస్తవాలు



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ప్రచారం పొందుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి రేటు 6.5 నుండి 6.6 శాతం మధ్య ఉండవచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తున్నాయి. అయితే ఒక ఆర్థిక వ్యవస్థ విజయాన్ని కేవలం జీడీపీ వృద్ధి ద్వారా మాత్రమే కొలవలేం. ఉపాధి, ఆదాయం, కొనుగోలు శక్తి, వ్యవసాయ స్థితి, విద్య, ఆరోగ్యం, సామాజిక సమానత్వం వంటి అంశాలు కూడా అంతే ముఖ్యమైనవి.

స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం ప్రభుత్వ రంగ ఆధారిత మిశ్రమ ఆర్థిక వ్యవస్థను నిర్మించింది. ఉక్కు కర్మాగారాలు, ఆనకట్టలు, విద్యుత్ ప్రాజెక్టులు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలు, ఐఐటీలు, ప్రభుత్వ బ్యాంకులు వంటి నిర్మాణాలు దేశ పారిశ్రామికీకరణకు పునాది వేశాయి. 1991 తర్వాత సరళీకరణ విధానాలు ప్రారంభమయ్యాయి. 2014 తర్వాత ప్రైవేటీకరణ, కార్పొరేట్ ప్రోత్సాహకాలు, పన్ను రాయితీలు, ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాలు మరింత వేగం పుంజుకున్నాయి.

ఈ కాలంలో అత్యంత కీలక నిర్ణయాల్లో ఒకటి 2019 కార్పొరేట్ పన్ను కోత. అప్పటి వరకు సుమారు 30 శాతం ఉన్న కార్పొరేట్ పన్నును 22 శాతానికి, కొత్త తయారీ పరిశ్రమలకు 15 శాతానికి తగ్గించారు. పెట్టుబడులు పెరుగుతాయని, ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. కానీ తరువాతి గణాంకాలు అంత స్పష్టమైన విజయాన్ని చూపలేదు.

పార్లమెంట్‌లో ప్రభుత్వం ఇచ్చిన వివరాల ప్రకారం కార్పొరేట్ పన్ను రాయితీలు, మినహాయింపుల వల్ల ప్రభుత్వానికి కోల్పోయిన ఆదాయం 2021-22లో =o 96,892 కోట్లు, 2022-23లో =o 88,109 కోట్లు, 2023-24లో దాదాపు =o 98,999 కోట్లు. అంటే ప్రతి సంవత్సరం సుమారు లక్ష కోట్ల రూపాయల మేర ప్రభుత్వ ఆదాయం తగ్గుతోంది. అయితే ఈ భారీ రాయితీలకు సమాన స్థాయిలో ఉద్యోగాల పెరుగుదల లేదా పారిశ్రామిక పెట్టుబడుల విస్ఫోటనం కనిపించలేదని విమర్శకులు పేర్కొంటున్నారు.

దేశంలో సంపద పంపిణీ కూడా ఆందోళనకరంగా మారుతోంది. ప్రపంచ అసమానతలపై వచ్చిన అనేక అధ్యయనాలు భారతదేశంలో సంపద కేంద్రీకరణ పెరుగుతోందని సూచిస్తున్నాయి. దేశంలోని అత్యంత ధనిక వర్గం సంపద వేగంగా పెరుగుతుండగా, గ్రామీణ కుటుంబాల వాస్తవ ఆదాయాల పెరుగుదల నెమ్మదిగా సాగుతోంది. ఫలితంగా జీడీపీ పెరిగినా మార్కెట్‌లో విస్తృత కొనుగోలు శక్తి పెరగడం లేదు.

2016 నోట్ల రద్దు నిర్ణయం కూడా భారత ఆర్థిక చరిత్రలో కీలక మలుపు. అసంఘటిత రంగం, చిన్న వ్యాపారాలు, గ్రామీణ మార్కెట్లు తీవ్ర ప్రభావానికి గురయ్యాయి. భారతదేశంలో ఉపాధిలో సగానికి పైగా వాటా ఉన్న అసంఘటిత రంగం ఇప్పటికీ ఆ దెబ్బ నుంచి పూర్తిగా కోలుకోలేదని అనేక ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యోగాల విషయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. అధికారిక గణాంకాలు ఉపాధి పెరుగుదలను చూపించినా, ఉద్యోగాల నాణ్యతపై ప్రశ్నలు కొనసాగుతున్నాయి. 2017-18లో



క్రమబద్ధ వేతన ఉద్యోగాలు మొత్తం ఉపాధిలో 22.8 శాతం ఉండగా, 2022-23 నాటికి అవి 20.9 శాతానికి తగ్గినట్లు కార్మిక గణాంకాల విశ్లేషణలు సూచిస్తున్నాయి. అంటే స్థిరమైన ఉద్యోగాల కంటే అస్థిరమైన ఉపాధి పెరుగుతోందన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి.

"మేక్ ఇన్ ఇండియా" ప్రారంభించి దశాబ్దం దాటినా తయారీ రంగం జీడీపీలో వాటా ఇంకా 15-17 శాతం మధ్యే ఉంది. చైనా అభివృద్ధి దశలో తయారీ రంగం 30 శాతానికి పైగా చేరి కోట్లాది ఉద్యోగాలను సృష్టించింది. భారతదేశం ఆ స్థాయికి ఇంకా చేరుకోలేదు. ఫలితంగా ప్రతి సంవత్సరం ఉద్యోగ మార్కెట్లోకి వచ్చే లక్షలాది యువతకు తగిన అవకాశాలు లభించడం లేదు.

వ్యవసాయ రంగం పరిస్థితి కూడా అంత సంతృప్తికరంగా లేదు. జీడీపీలో వ్యవసాయం వాటా సుమారు 15 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జనాభాలో పెద్ద భాగం ఇంకా వ్యవసాయంపైనే ఆధారపడుతోంది. చిన్న కమతాలు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, నీటి సమస్యలు, వాతావరణ మార్పులు రైతులపై ఒత్తిడి పెంచుతున్నాయి.

రూపాయి విలువ క్షీణత కూడా ఆర్థిక బలహీనతకు సంకేతం. 2014లో ఒక అమెరికన్ డాలర్ విలువ సుమారు రూ. 60-63 ఉండగా, ఇప్పుడు అది రూ. 96 కు పైగా చేరిన స్థాయిలు నమోదయ్యాయి. రూపాయి బలహీనపడటం వల్ల చమురు, ఎరువులు, యంత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతులు ఖరీదవుతున్నాయి. భారతదేశం తన ముడి చమురు అవసరాల్లో 85 శాతానికి పైగా దిగుమతులపై ఆధారపడుతోంది. కాబట్టి అంతర్జాతీయ చమురు ధరల పెరుగుదల నేరుగా భారత వినియోగదారులపై ప్రభావం చూపుతోంది.

విదేశీ పెట్టుబడుల విషయంలో కూడా మిశ్రమ చిత్రం కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగినా, తిరిగి వెనక్కి వెళ్లే పెట్టుబడులు, లాభాల తరలింపు కారణంగా నికర విదేశీ పెట్టుబడులు చాలా తక్కువ స్థాయికి పడిపోయిన సంవత్సరాలు ఉన్నాయి. ఇది పెట్టుబడి నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో కూడా సవాళ్లు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ద్రవ్య లోటు లక్ష్యాన్ని జీడీపీలో 4.9 శాతంగా నిర్ణయించింది. అంతకుముందు అది 5.8 శాతం స్థాయిలో ఉంది. ఇది ఆర్థిక క్రమశిక్షణకు సంకేతమే అయినప్పటికీ, అప్పులు, వడ్డీ చెల్లింపులు, సంక్షేమ ఖర్చులు, మౌలిక వసతుల పెట్టుబడుల మధ్య సమతుల్యతను కొనసాగించడం పెద్ద సవాలు.

అంతర్జాతీయ సూచికలు కూడా భారత అభివృద్ధి నమూనాపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 2023 మానవాభివృద్ధి సూచికలో భారత్ 193 దేశాల్లో 130వ స్థానంలో నిలిచింది. ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశానికి ఇది గొప్ప స్థానం కాదు. ఆరోగ్యం, విద్య, ఆదాయ పంపిణీ రంగాల్లో ఇంకా పెద్ద అంతరాలు ఉన్నాయని ఇది సూచిస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థకు అవసరమైనది కేవలం అధిక జీడీపీ వృద్ధి కాదు. వ్యవసాయ రంగంలో ఉత్పాదక పెట్టుబడులు పెరగాలి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చౌక రుణాలు అందాలి. తయారీ రంగం వాటాను కనీసం 25 శాతం వరకు పెంచే దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. విద్య, ఆరోగ్యం, పరిశోధన రంగాలపై ప్రభుత్వ వ్యయం పెరగాలి. కార్మికుల వేతనాలు పెరిగి కొనుగోలు శక్తి బలపడాలి. పునరుత్పాదక ఇంధన రంగంలో భారీ పెట్టుబడులు పెట్టి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలి.

జీడీపీ వృద్ధి గణాంకాలు ఒక దేశానికి గర్వకారణం కావచ్చు. కానీ నిరుద్యోగ యువకుడు ఉద్యోగం కోసం ఎదురుచూస్తుంటే, రైతు అప్పులతో పోరాడుతుంటే, చిన్న వ్యాపారి మార్కెట్ కోసం తంటాలు పడుతుంటే, కేవలం వృద్ధి శాతాలను చూపించడం సరిపోదు. ఒక ఆర్థిక వ్యవస్థ విజయాన్ని చివరికి నిర్ణయించేది స్టాక్ మార్కెట్ కాదు, కార్పొరేట్ లాభాలు కాదు, జీడీపీ సంఖ్యలు కూడా కాదు. సాధారణ పౌరుడి జీవితం ఎంత మెరుగుపడిందనేదే అసలు ప్రమాణం. అదే ప్రశ్నకు భారత ఆర్థిక విధానాలు ఇంకా పూర్తిస్థాయి సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల హవా







మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల హవా

తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్లో నిర్వహించిన బ్యాడ్మింటన్ ఛాంపియన్ పోటీలలో కరీంనగర్ జిల్లా కు చెందిన మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో మాస్టర్స్ బ్యాట్మింటన్ అకాడమీ చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు అండర్ 19 విభాగంలో ఎస్ హర్షవర్ధన్ ,ప్రసన్న విన్నర్ గా గెలుపొందారు. అలాగే అండర్ 17 విభాగంలో విగ్నేశ్వర్. నాగ చైతన్య రన్నర్ గా గెలుపొందారు. అలాగే అందరికీ 15 విభాగంలో హర్షవర్ధన్ మరియు అమిత్ నివాస్ రన్నర్ గెలుపొందారు.. అండర్ 11 ఇయర్స్ విభాగంలో నవ్యాజ్. మరియు వ్రిహన్ రన్నర్ గా గెలుపొందారు. బాలికల విభాగం అండర్ 15 లో నందిని మరియు ఆద్య విన్నర్ గెలుపొందారు. అండర్ 13 విభాగంలో లక్ష్మీ ప్రసన్న మరియు ప్రసన్న విన్నర్గా గెలుపొందారు.అండర్ 13 విభాగంలో వేదశ్రీ. త్రిషిక రన్నర్ గా గెలుపొందారు. వీరందరికీ మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ గుంటపల్లి స్వామి బ్యాడ్మింటన్ క్రీడాకారులకు స్వీట్లు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు కేమసారపు తిరుపతి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా సెక్రెటరీ బండారి శేఖర్. బ్యాడ్మింటన్ కోచులు లక్ష్మణరావు రాధాకృష్ణ, సురేందర్ ప్రత్యేక అభినందనలు అలాగే పిల్లల్ని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పంపించిన తల్లిదండ్రులకు అభినందనలు.

జనసైన్యం సిటి




















## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**జనసైన్యం సిటి**

జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆపదలో సహాయానికి రా ఆధ్వర్యంలో కిసాన్ నగర్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ 2004 సంవత్సరం నుండి జూన్ 14 ను అన్ని దేశాల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు 1901 లో ఆస్ట్రేలియా కు చెందిన నోబుల్ విజేత కార్ల్ ల్యాండ్ స్టీనర్ మొదటిసారిగా రక్తాన్ని వర్గీకరించారు దీంతో ఆయన జయంతికి గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. తల సేమియా సికిల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు మరియు 20 మంది రక్తదానం చేసినట్లు గోపికృష్ణ తెలిపారు . ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలని కొనియాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి రక్తదానానికి అర్హులని మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అనారోగ్యం బారిన పడినప్పుడు రక్తం అందక ఎంతోమంది ఇబ్బంది పడుతున్న సందర్భంలో వారిని రక్తదానంతో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా 41 సార్లు స్వయంగా రక్తదానం చేస్తూ ఇతరులను రక్తదానం పట్ల ప్రోత్సహిస్తున్న డాక్టర్ ఆర్. గోపి కృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల కిరణ్, చాడ ఆనంద్, కిరణ్, ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, సభ్యులు ఎం. రవి చందర్, ఎస్. నిఖిల్, అద్వైత్ మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల, జనసైన్యం న్యూస్.

దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీమ్, మల్యాల మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి తిరుపతి గౌడ్ మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కీలక పాత్ర పోషించారు. దుబాయ్‌కు వెళ్లి స్వయంగా పర్యవేక్షించిన ఆయన, మృతదేహాలను స్వగ్రామాలకు తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక అంబులెన్సుల ద్వారా వారి నివాసాలకు చేర్చే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే, తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 20 వేల చొప్పున అంత్యక్రియల ఖర్చుల కోసం అందజేశారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా సంక్షోభంతో కోలుకోలేని స్థితిలో చైనా




**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**

ప్రస్తుతం చైనా జనాభా 1.413 బిలియన్లతో భారత్ (1.48 బిలియన్లు) తర్వాత 2వ అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలుస్తున్నది. నేటి జనాభా మార్పుల గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే రానున్న రోజుల్లో చైనా పతనం తథ్యం అనిపిస్తోంది. ప్రస్తుతం చైనాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, ఉత్పాదకతకు మూలాధారమైన యువత సంఖ్య తగ్గడం వేగంగా జరుగుతోంది. దీనికి తోడుగా అత్యంత ప్రమాదకరమైన మరో జనాభాకు సంబంధించిన అంశం చైనాను నిద్ర పోనివ్వడం లేదు. నేటి డిజిటల్ ఏఐ యుగంలో చైనాలో మహిళల జనాభా తగ్గడం గమనిస్తున్నారు. మళ్లీ జనాభా కోలుకునే స్థాయికి రావడానికి కావలసినంత మహిళల జనాభా కనిపించడంతో లేదు. ఐరోపా, జపాన్‌లో జనాభా ఒకే సారి కాకుండా క్రమంగా, నెమ్మదిగా తగ్గడం జరిగింది. మహిళల సంఖ్య తగ్గడంతో చైనాలో జనాభా ప్రతికూల మార్పులు వేగంగా జరుగుతున్నాయి. రానున్న భవిష్యత్తులో చైనాలో జనాభా మళ్లీ పెరగడం అసాధ్యంగా తోస్తున్నది. ఈ ప్రతికూల జనాభా మార్పులతో చైనాలో వినియోగదారులు తగ్గడం, మార్కెట్ కుచించుకుపోవడంతో చైనా ప్రగతి కుంటుపడే ప్రమాదం ఏర్పడుతున్నది.

**ఒకటికి పడిపోయిన చైనా 'మొత్తం సంతానోత్పత్తి రేటు' :**


1980–2016 మధ్య కాలంలో చైనా నిర్బంధంగా అమలు పరిచిన "ఏక సంతాన విధానం (వన్ చైల్డ్ పాలసీ)" కారణంగా స్త్రీ పురుష నిష్పత్తి భారీగా పడిపోయింది. ఒకే కొడుకులను మాత్రమే కనాలనే చైనా దంపతులు ఆడ బిడ్డల్ని కడుపులోనే అబార్షన్ రూపంలో హత్య చేయడం కొనసాగింది. 2016 తర్వాత చైనాలో "ద్వి సంతాన విధానం" అమలులోకి వచ్చింది. 2021లో చైనా "ముగ్గురు పిల్లల విధానం" ప్రవేశపెట్టబడింది. ఎక్కువ పని గంటలు, జీవనశైలి మార్పులు, పట్టణీకరణ ప్రభావం, అధిక జీవన వ్యయం, మారుతున్న సామాజిక నియమాలు, తక్కువ వేతనాలు ఉండడంతో చైనాలో దంపతులు పిల్లల్ని కనడానికి జంకుతున్నారు. 2022 నుంచి చైనా జనాభా క్షీణించడం మొదలైంది. నేటి చైనా జనాభా 141 కోట్ల నుంచి 2100 నాటికి 63 కోట్లకు పడిపోవచ్చని హెచ్చరిస్తున్నారు. 1970లో మొత్తం సంతానోత్పత్తి రేటు 5.81 ఉండగా, 1979లో 2.75 వరకు పడిపోయింది. 2020 నాటికి ఇది 1.18, ప్రస్తుతం దాదాపు ఒకటి కన్న తక్కువగా నమోదు అవుతోంది. చైనా జనాభా సగటు వయస్సు 40.6 ఏండ్లు దాటింది. భారత జనాభా సగటు వయస్సు 29.2 ఏండ్లుగా నమోదు అవుతున్నది. 2040 నాటికి వృద్ధులు దాదాపు 28 మిలియన్లకు, 2050 నాటికి జనాభాలో 30 శాతానికి చేరవచ్చు. నేడు చైనాలో జననాల రేటు తగ్గడం, వృద్ధుల జనాభా వేగంగా పెరగడం, శ్రామికశక్తి కుచించుకుపోవడం వల్ల ఆ దేశ ఆర్థిక సామాజిక ప్రగతి ప్రమాదంలో పడుతున్నది. నేడు చైనాలో సంతానోత్పత్తి రేటు ప్రమాదకరమైన ఒకటికి పడిపోయింది. యువశక్తి తగ్గడం వల్ల శ్రామిక శక్తి పలుచబడుతోంది. వృద్ధుల జనాభా పెరగడంతో వారి పోషణ మహా భారమై పోతూ, వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి.

**చైనా జనాభాకు సంబంధించిన '4-2-1 నియమం':**

చైనా జనాభా మార్పుల వివరణకు "4-2-1 నియమం" ప్రతిపాదించబడింది. ఒక బిడ్డకు అమ్మానాన్న రూపంలో ఇద్దరు, నలుగురు పెద్దల (తాతలు - అమ్మమ్మ/నాన్నమ్మ) రూపంలో నలుగురు ఒక కుటుంబంగా ఉంటున్నారు. ఒక యువకుడు తన తల్లితండ్రులు ఇద్దరు, నలుగురు పెద్దలు లేదా వృద్ధులు (తాత బామ్మలు) ఒకే గొడుగు కింద ఉండవలసి వస్తున్నది. నేడు చైనాలో కేవలం 36 శాతం జనాభా మాత్రమే 20 నుంచి 59 ఏండ్ల వయస్సు లోపు ఉన్నారు. ఇదే జనాభా భారత్‌లో దాదాపు 60 శాతం వరకు ఉండడం విశేషం. ఈ జనాభా పడిపోవడంతో పారిశ్రామిక, తయారీ రంగ ప్రగతి రథం కదలడానికి మొరాయిస్తున్నది. సమీప భవిష్యత్తులో వినియోగదారులు తగ్గిపోయి ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరికలు వింటున్నాం. ఒకప్పుడు అత్యధిక ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తూ చైనా అగ్ర భాగాన ఉండేది.

నేడు జరుగుతున్న అవాంఛనీయ జనాభా మార్పులతో ఆర్థిక అభివృద్ధి ప్రమాదకరమైన పతన అంచున నిలబడింది. సంతానోత్పత్తి తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరగడం, శ్రామిక శక్తి పలుచబడడం, మహిళల జనాభా కుచించుకు పోవడంతో చైనా పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. నిర్మాణాత్మక అసమర్థతలు, స్థిరాస్తి సంక్షోభాలు, క్షీణిస్తున్న ఎగుమతులు చైనా ప్రగతికి ఆటంకాలుగా నిలుస్తున్నాయి. ఈ ప్రమాదకరమైన జనాభా ప్రతికూల మార్పులను ఆకళింపు చేసుకొని చైనా సరైన చర్యలకు పూనుకోని యెడల రానున్న రోజుల్లో చైనా అభివృద్ధి పతనం కాక తప్పదని తెలుసుకోవాలి.

## కన్నీటి కడలి



మనం
సంపాదించిన ధనం..
మనతో రాదని మనందరికీ తెలుసు
కాని ప్రాణం పోయే ఆఖరు క్షణం దాకా..
డబ్బు లేక బతకలేని దుస్థితిలో ఉన్నాం !
నా భుజంపై వాలి కన్నీరు పెట్టినోళ్లు..
నా అత్యంత ఆత్మీయులని తెలుసుకున్నా
ఒకరి కన్నీటిని తుడిచే అవకాశం..
నాకు రావడం అదృష్టంగా భావించా !
నిజాన్ని కుండబద్దలు కొట్టినోళ్లను..
నేటి పౌర సమాజం ఇష్టపడదు
అందరిలో లోపాల పుట్టలు ఉన్నాయి
వాటి గుట్టు విప్పినోడే జీవితకాల శత్రువు !
నీటి పడితే చనిపోకుండా ఉండటానికి..
తీవ్ర అలల్ని దాటడానికి ఈదడం నేర్చుకో..
కష్టనష్టాల కన్నీటి కడలిని దాటడానికి..
సమస్యల భవసాగరం దాటడం నేర్చుకో !
మాటలు మహా శక్తివంతమైనవి
విరిగిన మనసుల్ని అతికిస్తాయి
వజ్ర గుండెను ముక్కలు చేస్తాయి
నోటి మాటపై నియంత్రణ పెంచుకో !

మధుపాళీ

## రెనే హాస్పిటల్ వారి ఇందారం ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన






జైపూర్ మండలం ఇందారం గ్రామంలో సర్పంచ్ మహమ్మద్ ఫయాజుద్దీన్ మరియు ఉపసర్పంచ్ ఎలకటూరి శివ గారి ఆధ్వర్యంలో రెనే హాస్పిటల్ కరీంనగర్ మరియు సింగరేణి రెనే కార్డియాక్ సెంటర్ గోదావరిఖని వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇందారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ ఈసీజీ లాంటి అవసరమైన పరీక్షలు నిర్వహించి క్యాంపుకు హాజరైన ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా గుండె వ్యాధుల పట్ల అవగాహన లేకపోవడం వల్ల ఎంతో మంది గుండె జబ్బులకు గురవుతున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గోదావరిఖని కార్డియాక్ సెంటర్ కు సంబంధించిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. తులసి రామ్, డాక్టర్ ధర్మతేజ, క్రిటికల్ కేర్ వైద్యులు డా. సంతానం, వైద్యులు డా. క్రాంతి కుమార్, డా. తేజస్విని పాల్గొని సుమారు 410 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ వైద్య శిబిరానికి నేతృత్వం వహించిన గోదావరిఖని లో గల సింగరేణి రెనే కార్డియాక్ సెంటర్ హెడ్ రామకృష్ణ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో ఫుల్ టైం కార్డియాలజిస్ట్ కలిగిన ఒకే ఒక హాస్పిటల్ సింగరేణి కార్డియాక్ సెంటర్ అని దీనివల్ల ఈ సింగరేణి కార్మిక ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని రాబోయే రోజుల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తూ ప్రజలకు గుండె వ్యాధుల పట్ల మరియు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచే విధంగా మార్పును తీసుకొస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇప్పుడు గుండె వ్యాధులకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అతి తక్కువ దూరంలో అత్యాధునిక పరికరాలతో అనుభవం గల డాక్టర్లతో ఒక మంచి కార్డియాక్ సెంటర్ మన గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సామాన్యునికి అందుబాటులో అసమాన వైద్యం అన్న మా చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి ఆశయాలకు అనుగుణంగా తామంతా పనిచేస్తామని, గ్రామీణ ప్రాంతాలకు కూడా అత్యాధునిక వైద్య సౌకర్యాలు విస్తరించాలన్న అనే సంకల్పానికి మేము అందరం తోడుంటామని ఆయన అన్నారు. ఈ క్యాంపు నిర్వహించడానికి సర్పంచ్ మహమ్మద్ ఫయాజుద్దీన్ మరియు ఉపసర్పంచ్ శివ గారు అందించిన సహకారం మరువలేనిదని, గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల వారు తీసుకున్న శ్రద్ధ ఎంతో అభినందనీయమని అన్నారు ఇంత మంచి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులతో పాటు రెనే హాస్పిటల్ కరీంనగర్ మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, గోదావరిఖని సింగరేణి కార్డియాక్ సెంటర్ హెడ్ రామకృష్ణ, మేనేజర్లు అవినాష్, గౌతం లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## శంకరపట్నంలో వైభవంగా చిరుతల రామాయణం



**జనసైన్యం సిటి**


శంకరపట్నం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న 'చిరుతల రామాయణ' ప్రదర్శనలు నేటితో ముగిశాయి. ఈ కార్యక్రమ ముగింపు సందర్భంగా ఈరోజు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని అత్యంత కన్నులపండువగా నిర్వహించారు.పురాతన కళకు ప్రాణం పోస్తూ..లింగాపూర్ గ్రామానికి చెందిన స్థానిక కళాకారులు రామాయణంలోని వివిధ ఘట్టాలలో తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రతి ఒక్క కళాకారుడు తమతమ పాత్రల్లో లీనమై, జీవం పోస్తూ ప్రదర్శన ఇవ్వడం విశేషం. మరుగున పడిపోతున్న పురాతన, జానపద కళలను బతికించుకునేందుకు లింగాపూర్ గ్రామ కళాకారులు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని పలువురు గ్రామస్తులు, భక్తులు ఎంతగానో అభినందించారు.ఈ అద్భుత ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమం ప్రముఖ గురువులు, మహారాజశ్రీ అలివేలు సమ్మిరెడ్డి గ పర్యవేక్షణలో, ఆద్వర్యంలో అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. అలాగే, ఈ కార్యక్రమ విజయవంతానికి లికోడూరు తిరుపతి ప్రత్యేక పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ ప్రదర్శనలో కేవలం లింగాపూర్ గ్రామ కళాకారులే కాకుండా, పరిసర వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉత్తమ కళాకారులు కూడా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తరించి, కళాకారులను ఘనంగా సత్కరించారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి



జనసైన్యం సిటి

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, తెలంగాణ హ్యాండ్లూమ్ మరియు టెక్స్ టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ అన్నారు. కరీంనగర్ లోని పద్మశాలి కళ్యాణమండపంలో కరీంనగర్ జిల్లా పోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ఉద్యోగులకు పద్మ రత్న పురస్కారాలు ఆదివారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహోత్సవ కార్యక్రమానికి పోప అధ్యక్షుడు పోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా, వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను ఉన్నత స్థితికి ఎదగాలని కృషి చేస్తున్నారని, వారి ఆశయాల కోసం విద్యార్థులు కష్టపడి విద్యలో రాణించాలని అన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతంగా ఎదగాలన్నారు. సోషల్ మీడియా, సినిమాలకు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా పోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేయడం అభినందనీయ మన్నారు. విద్యార్థులలో స్ఫూర్తిని నింపేందుకు ఈ పురస్కారాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాలో పోపా ఆధ్వర్యంలో మొదటగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా పోపా ఆదర్శంగా నిలిచిందన్నారు. చట్టసభల్లో పద్మశాలీలు రాజకీయంగా ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కష్టానికి ప్రతిభకు గుర్తింపుగా ప్రతిభ పురస్కారాలను పోపా ఆధ్వర్యంలో చేపడుతున్నారని, అలాగే ఉద్యోగులకు సేవలకు గుర్తింపుగా పద్మ రత్న పురస్కారాలు అందజేయడం సంతోషకరమన్నారు. పద్మశాలీల కార్పొరేషన్ ద్వారా టెక్స్ టైల్ ద్వారా ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. రాజకీయంగా, సామాజికంగా పద్మశాలీలు వెనుకబడినారని, పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. పూపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ పాలకవర్గ సభ్యులు జిల్లాలో ప్రతిభ పురస్కారాలు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ దంపతులను మెమొంటో శాలువాతో ఘనంగా వారు సత్కరించారు.ఈ కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జున్, ట్రాన్స్కో ఎస్సీ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారిని మార్త సరస్వతి, రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్, పోలీసుల సంక్షేమ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మామిడాల సురేందర్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణ హరి, పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం, పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు, యువజన సంఘం అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మహేషుని మల్లేశం, కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, శాతవాహన యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ హరికాంత్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్, పోపా జిల్లా నాయకులు మంచికట్ల రమేష్, ఆడేపు శ్రీనివాస్, పిస్క లక్ష్మీనారాయణ, ఎలిగేటి శ్రీనివాస్, వేముల లక్ష్మీనారాయణ, మాంచాల మోహన్, గోలి వినోద్ కుమార్, వంగ రవీందర్, వంగర ఆంజనేయులు, దేవులపల్లి రేణుక, వివిధ శాఖల ఉద్యోగులు, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.


యంగ్ డైనమిక్ స్టార్
గుంటపల్లి శివకృష్ణకు
జన్మదిన శుభాకాంక్షలు
నిండు నూరేళ్లు ఆరోగ్యంతో చల్లగా
భగవంతుడు నీకు సంపూర్ణ ఆరోగ్యం
మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరుతూ
మిత్ర బృందం
జన సైన్యం
జన సైన్యం దినపత్రిక రిపోర్టర్స్ బృందం
గుంటపల్లి ఫ్యామిలీ